రైతులపై చిత్త శుద్ధిలేని ప్రభుత్వం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంతారెడ్డి తిరుపతిరెడ్డి

రామాయంపేట, సెప్టెంబర్ 22 : రైతుల సంక్షేమంపై కాంగ్రెస్‌ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి కంతారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల ముందుకు రావాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులే విజయం సాధిస్తారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలే తమకు విజయాలు వరిస్తాయన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

రామాయంపేట పట్టణంలోని బాధిత కుటుంబాలకు కంతారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్థికసాయం అందజేశారు. మాజీ వార్డు సభ్యుడు మృతుడు కోనపురం వెంకటి కుటుంబానికి రూ.10 వేలు, గొల్పర్తికి చెందిన వెంకటాపూరం శివ రాములు కుటుంబానికి రూ.5వేలు, దంతెపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్ తండ్రి మృతి చెందడంతో గ్రామానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, భిక్షపతి, బొర్ర అనిల్, బానప్పగారి నర్సారెడ్డి, మల్యాల కిషన్, చింతల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల కుల బహిష్కరణ దురదృష్టకరం

మాట్లాడుతున్న ముదిరాజ్ మత్స్య శాఖ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్ తదితరులు

చేగుంట, సెప్టెంబర్ 22 : ముదిరాజ్ కులస్తులను సాంఘిక కుల బహిష్కరణకు గురి చేయడం దురదృష్టకరమని ముదిరాజ్ మత్స్య శాఖ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్, ఫిషర్‌మెన్ సొసైటీ గ్రామఅధ్యక్షుడు మహేశ్, ప్రధాన కార్యదర్శి సురేశ్ పేర్కొన్నారు. నార్సింగి మండలం వల్లూర్ పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి వారు మాట్లాడారు. వల్లూర్ గ్రామంలో 20 రోజుల నుంచి ముదిరాజ్ కులస్తులపై అన్ని కులాలు ఏకమై తమకు చెరువుల్లో వాటాలు ఇవ్వాలని, లేనిపక్షంలో మీకు ఎలాంటి పనులు చేయలేమని, ఎవరూ సహకరించరని, మాట్లాడరని సాంఘిక బహిష్కరణ విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్, మత్స్య శాఖ, తహసీల్దార్, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అదనపు కలెక్టర్ ఇరువర్గాలో చర్చించినా ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి గణేశ్, ఉపాధ్యక్షుడు కయ్య ఆంజనేయులు, నాయకులు వెంకటి, ఆంజనేయులు, గణేశ్, అశోక్, పోచయ్య, స్వామి, రాజశేఖర్, సురేశ్, సిద్ధిరాములు పాల్గొన్నారు.

ముదిరాజుల హక్కుల కోసం పోరాడుదాం

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్

రామాయంపేట, సెప్టెంబర్ 22 : ముదిరాజుల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పోరాటానికి సిద్ధంగా ఉండాలని సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ అన్నారు. ఆదివారం రామాయంపేటలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ డీ గ్రూపు నుంచి ఏ గ్రూపులోకి చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మహాసభ ముదిరాజ్ సంఘం కమిటీ అధ్యక్షుడు పుట్టి రాజు, రాష్ట్ర నాయకుడు మందుమూల సపానదేవ్, జగదీశ్వర్ ప్రసాద్, నారాయణ, శ్రీనివాస్, టప్పా కుమార్, బొడ్డు పుష్పలత, తలారి భిక్షపతి, పోచమ్మల అశ్విని, ఆంజనేయులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డమీది సుజాత, పాండు వినోద్, జిల్లా యువత అధ్యక్షుడు పురం రవి, అల్లుడు జగన్, మల్లేశం, రాజకిషన్, పోచమ్మల పైలయ్య తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త
- మురుగు కాల్వలను శుభ్రం చేయని వైనం
- కంపు కొడుతుండడంతో స్థానికుల ఇబ్బందులు
- పట్టించుకోని ప్రత్యేక అధికారులు

గౌతాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పక్కన నిలిచిన వర్షం నీరు

ఎస్సీ కాలనీలో మురుగు కాల్వలో పేరుకపోయిన పిచ్చిమొక్కలు,వ్యర్థాలు

చిలిపిచెడ్, సెప్టెంబర్ 22 : మండల పరిధిలో పారిశుధ్యం పడకేసింది. 9 నెలల నుంచి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామస్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌతాపూర్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. గ్రామంలోని వీధులు, పాఠశాలలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. పాఠశాల వెనుక ఉన్న మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదు. దుర్వాసన వెదజల్లుతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక పాలనలో అధికారులకు చిత్తశుద్ధి కరువైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై వర్షం నీరు నిలిచి వెళ్లేందుకు పలు అవస్థలు పడుతున్నారు. ఎక్కడపడితే చెత్త పేరుకుపోయింది. సోమక్కపేట, చండూర్, అజ్జమర్రి, శీలాంపల్లి, జగ్గంపేట, రహీంగూడ తండా, టోప్యా తండా,గన్య తండా గ్రామాల్లో మురుగు కాల్వల్లో చెత్తతో పాటు ప్లాస్టిక్ బాటిళ్లు పేరుకుపోయాయి. కంపు కొడుతుండడంతో పాటు ఈగలు, దోమలు వృద్ధి చెంది రోగాలకు నిలయంగా మారుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త

అధ్వానంగా పశువుల నీటి తొట్టి

యేసయ్య నామస్మరణతో హోరెత్తిన చర్చి

మెదక్ చర్చిలో పార్థనల్లో పాల్గొన్న భక్తులు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 22 : మెదక్ మహా దేవాలయం (చర్చి) యేసయ్య నామస్మరణతో హోరెత్తింది. ఆదివారం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో తరలిరావడంతో చర్చి ప్రాంగణం కిటకిటలాడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం గంటకోసారి జరిగిన ప్రత్యేక ప్రార్థనలో యేసయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చర్చి ప్రెసిబేటరి ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య భక్తులనుద్దేశించి దైవ సందేశం ఇచ్చారు. పాస్టర్లు డేవిడ్, జైపాల్, శ్రీనివాస్ భక్తులను ఆశీర్వదించారు. ప్రార్థనల్లో సీఎస్ఐ కమిటీ సభ్యులు గంట సంపత్, ప్రాంక్ జాన్సన్, సంశాన్‌సందీప్, సువన్‌డగ్లస్, నోబుల్‌సన్, జాయ్‌ముర్రే తదితరులు పాల్గొన్నారు.

గాయకుడు రామాచారికి కిన్నెర అవార్డు

శివ్వంపేట, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన కొమండూరి రామాచారికి కిన్నెర-బాలు పురస్కారం ప్రదానం చేయనున్నట్లు ఆయన బాల్య మిత్రుడు జిన్నారం పెద్దగోని సూర్యం కుమార్‌గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 24న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ డాక్టర్ పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం వర్ధంతిని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, కిన్నెర కల్చరర్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు రామాచారికి ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సినీ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, గౌరవ అతిథులుగా డాక్టర్ వొలేటి పార్వతీశం, ఆత్మీయ అతిథులుగా భోగరాజు మూర్తి హాజరు కానున్నారని తెలిపారు. శివ్వంపేట మండలానికి చెందిన రామాచారి అంచలంచెలుగా ఎదిగి ప్రముఖ సంగీత దర్శకులు, గాయకులుగా ఎదిగి కిన్నెర బాలు పురస్కారం అందుకోబోతున్నారని ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 22 : చిన్నశంకరంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 18 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు. అప్పుడు పాఠ్యాంశాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సామ్రాట్, సుధాకర్, సంతోష్, పృథ్వీరాజ్, శ్రావణ్, నర్సింహులు, నిర్మల, నవీన్, రజని, అంకుశ, రాజ్యలక్ష్మి, మధులత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజం

బదిలీపై వెళ్తున్న సత్యనారాయణను సన్మానిస్తున్న వార్డెన్లు

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 22 : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. చిన్నశంకరంపేటలోని ఎస్సీ హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకుడు వేణుమాధవ్, హాస్టల్ వార్డెన్లు సిద్ధార్థ, నర్సింహులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

సాయికుమార్ (ఫైల్)

కొల్చారం, సెప్టెంబర్ 22: బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందిన ఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతువాగువద్ద శనివారం రాత్రి జరిగింది. కుటుంబీకులు, పోలీసుల కథనం ప్రకారం... కౌడిపల్లి మండల పరిధిలోని కొట్టాల గ్రామానికి చెందిన ఎర్రొల్ల సాయికుమార్ (24) మెదక్‌లోని జి రాక్స్ సెంటర్ లో పని చేస్తున్నాడు. శనివారం రాత్రి పని ముగించుకొని మామగారింటికి నర్సాపూర్ మండల పరిధిలోని తుజాల్‌పూర్ వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన రేలింగ్‌ను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108లో దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుడి మేనమామ నర్సింహులు చేసిన ఫిర్యాదు మేరకు ఎస్సై మహ్మద్‌గౌస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

రామాయంపేట, సెప్టెంబర్ 22 : విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మకార్ శశికాంత్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారికి ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు.

నేడు ప్రజావాణి

చేగుంట, సెప్టెంబర్ 22 : తహసీల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నారాయణ తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలని కోరారు.

రేపు ఫుట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 22 : ఉమ్మడి మెదక్ జిల్లా అండర్-17 ఫుట్‌బాల్ క్రీడాకారుల (బాలుర, బాలికల) ఎంపిక ఈ నెల 24న పట్టణంలోని వెస్లీ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నామని ఎస్‌జీఫ్ జిల్లా కార్యదర్శి రమేశ్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు 2008 జనవరి ఒకటో తేదీ తర్వాత జన్మించి ఉండాలన్నారు. బోనఫైడ్ సర్టిఫికెట్లు తీసుకొని ఉదయం 9 గంటల వరకు గ్రౌండ్‌కు చేరుకోవాలన్నారు. మిగతా వివరాలకు 9347344440 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే

రామాయంపేటలో వార్డు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

రామాయంపేట, సెప్టెంబర్ 22 : పట్టణంలో ఆరోగ్య సిబ్బంది ఆదివారం ఇంటింటి సర్వే చేపట్టారు. 12 వార్డుల్లో 12 మంది ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు ఇతర సిబ్బందితో కలిసి సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. లార్వా దోమలతోనే మలేరియా, డెంగీ తదితర వ్యాధులకు గురి కావాల్సి వస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జీలు ఉన్నారు.

తరలిన ముదిరాజులు

చేగుంట, సెప్టెంబర్ 22 : రామాయంపేటలో నిర్వహించే ముదిరాజ్ మహాసభకు ఆదివారం చేగుంట, నార్సింగి మండలాల నుంచి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. కార్యక్రమంలోనర్సింహులు, నారాయణ, ఆంజనేయులు, సాయికుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

వెంటనే కావలెను

★ వ్యవసాయ రంగంలో అనుభవం మరియు డ్రోన్ స్ప్రే యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించి ఒప్పించగలిగే నైపుణ్యం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రదేశం: సంగారెడ్డి, కామారెడ్డి, సం॥ సెల్: 9032527297.
NTZ-334401

వెంటనే కావలెను

★ Small/Medium తరహా DGCA సర్టిఫికేట్ కలిగి ఉండి 1 సంవత్సరం అనుభవం కలిగిన అగ్రిడ్రోన్ పైలట్ కావలెను. విద్యార్హత: ఇంటర్మీడియట్/డిగ్రీ కలిగినవారు సంప్రదించండి. సెల్: 9032527297.
NTZ-334402

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దుర్గమ్మసన్నిధిలో భక్తుల సందడి

ఏడుపాయలో భక్తుల సందడి

పాపన్నపేట, సెప్టెంబర్ 22 : పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల వన దుర్గా భవానీ మాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. భక్తులు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్, సిబ్బంది ఏర్పాటు చేశారు. పాపన్నపేట్ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ బందోబస్తు చర్యలు చేపట్టారు.

మల్లన్న ఆలయంలో..

మెదక్ రూరల్ : మల్లన్నఆలయంలో భక్తులు

మెదక్ రూరల్, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని మంబోజిపల్లి శివారులోని కొయ్యగుట్ట మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం స్వామికి వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పూజారి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరీ ఆలయంలో..

చిలిపిచెడ్, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని చిట్కుల్ శివారులో వెలిసిన చాముండేశ్వరీ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఆలయ ప్రధాన పూజరి ప్రభాకర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

సైబర్ మోసాలపై పోలీస్ కళాజాత

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై షేక్ మహబూబ్

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 22 : మద్దూరు మండలంలోని నర్సాయపల్లిలో మూఢనమ్మకాలు, సైబర్ మోసాలపై పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో'కనువిప్పు' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై జగదీశ్వర్, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిస్థితి విషమించి మహిళ మృతి

కోహెడ,సెప్టెంబర్ 22 : కోహెడ మండల సముద్రాల గ్రామానికి చెందిన వంగ సుమలత (32) పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందింది. సముద్రాలకు చెందిన సుమలత కుటుంబ తగాదాలతో శనివారం ఇంట్లో ఉరి వేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే సిద్దిపేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈరోజు చికిత్స పొందుతూ మృతి చెందింది. సుమలత తమ్ముడు కూరెల్ల కనుకయ్య ఫిర్యాదు మేరకు కోహెడ ఎస్ఐ అభిలాష్ కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వర్గల్‌లో కృత్తికనక్షత్ర పూజలు

శ్రీవల్లిదేవసేన సుబ్రహ్మణ్య స్వామికి పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

వర్గల్,సెప్టెంబర్22: వర్గల్ శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆదివారం కృత్తిక నక్షత్రం పురస్కరించుకొని ఆలయ వేద పండితుల ఆధ్వర్యంలో దేవతా మూర్తులకు విశేష పంచామృతాభిషేకం, లక్షపుష్పార్చన, ప్రత్యేక పూజలు జరిగాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో వర్గల్ ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

చేర్యాల, సెప్టెంబర్ 22 : బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చుంచనకోట గ్రామ శివారులో ఆదివారం రాత్రి చోటు జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమురవెల్లి మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన మురళి భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఆదివారం భార్య శైలజతో కలిసి బైక్‌పై చుంచనకోట గ్రామంలో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి కలిసి వెళ్లిన తిరిగి కిష్టంపేటకు వస్తున్న క్రమంలో చుంచనకోట గ్రామ శివారులోని దీకొండ మైస మ్మ సమీపంలో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొనడంతో బైక్ నడుపుతున్న మురళీ అక్కడిక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన భార్య శైలజను స్థానికులు చేర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సమాచారం తెలుసుకున్న చేర్యాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చేర్యాల ప్రభుత్వ దవఖానకు తరలించారు.

కడవేర్గు రోడ్డులో...

మండలంలోని కడవేర్గు గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. వివరాలు.. కడవేర్గుకు చెందిన కోమినేని కిషన్ ఆదివారం రాత్రి చేర్యాల నుంచి కడవేర్గుకు బైక్‌పై వెళుతున్న క్రమంలో కడవేర్గు శివారులో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో కిషన్ అక్కడిక్కడే మృతి చెందాడు. రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చేర్యాల ప్రభుత్వ దవఖానకు తరలించారు.

రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

భక్తుల పూజలందుకుంటున్న శ్రీ రేణుక ఎల్లమ్మ

నిజాంపేట, సెప్టెంబర్ 22 : మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి అంజాగౌడ్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

పాపన్నపేట, సెప్టెంబర్ 22 : ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని అర్కెల గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన చిట్యాల మొగులయ్య (52) హైదరాబాద్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం గ్రామానికి వచ్చాడు. సాయం త్రం పొలం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న చెట్టుకు ఉరివేసుకొన్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడికి భార్య సుగుణతో పాటు ము గ్గురు కూతుళ్లు ఉన్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ఈ విషయమై ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వివరణ కోరగా ఘటనకు సంబందించి ఫిర్యాదు అందాల్సి ఉందని తెలిపారు.

తిరుపతి లడ్డూపై విచారణ చేపట్టాలి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 22: తిరుమల తిరుపతి దేవస్థానంలో జంతువుల నెయ్యితో లడ్డూ ప్రసాదాన్ని తయారు చేసిన ఘటనపై ఏపీ ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.